WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

వరంగల్

21-2-2026





బాలానగర వెంకటేశ్వర స్వామి

## దేవాలయంలో బ్రహ్మోత్సవాలు

వరంగల్ నగరం బట్టల బజార్‌లోని 900 ఏళ్ల చరిత్ర కలిగిన అత్యంత ప్రాచీన ప్రసిద్ధిగాంచిన శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారి ఉత్సవసేవా సమితి ఆధ్వర్యంలో తేదీ 24-02-2026 మంగళవారం నుండి 01-03-2026 ఆదివారం వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు మన సేవా సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగనున్నాయి.

09



02

## రైతులకు సాగునీటిని అందించడమే ప్రధాన లక్ష్యం

### చెక్ డ్యామ్ పనులను పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆకేరు వాగుపై రూ. 65 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులను వర్ధన్నపేట ఎమ్మెల్యే ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.



05

## అభివృద్ధిపై చర్చకు సిద్ధమా.. రా చౌరస్తాలో కూర్చుందాం

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 26 డివిజన్ లలో డివిజన్ పర్యటనకు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మొదటగా 4 వ డివిజన్ లో రెండేళ్ల ప్రగతి పై మన వాడకు మన నాయిని కార్యక్రమం నిర్వహించారు. బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్ని శాఖల అధికారుల తో కలిసి నేరుగా 4 వ డివిజన్ పెద్దమ్మగడ్డ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దత్తక్షేత్రం ఆలయ అభివృద్ధి నిర్మాణం కోసం రూ 1 కోటితో శంకుస్థాపన చేశారు.

### పరిషత్‌పై కాంగ్రెస్ పార్టీ ముందస్తు వ్యూహారచన

04

- ఇన్చార్జి మంత్రులకు, స్థానిక ఎమ్మెల్యేలకు తప్పని తిప్పలు
- తగ్గేదేలే అంటున్న గులాబీ పార్టీ




# పరిషత్ ఎన్నికలకు పార్టీల కసరత్తు

ఇటీవల జరిగిన పంచాయతీ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుంది. అదేవిధంగా బిఆర్ఎస్ జరిగిన ఎన్నికల్లో తగ్గేదేలే అన్నట్టుగా కాంగ్రెస్కు గట్టి పోటీనే ఇచ్చి రెండవ స్థానంలో నిలిచింది. బిజెపి కూడా జరిగిన ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు పార్టీలకు దీటుగా అభ్యర్థులను నిలబెట్టి గట్టి పోటీ ఇచ్చినప్పటికీ మూడో స్థానానికి పరిమితమైందనే చెప్పుకోవచ్చు. ఇక ఇదే ఊపులో కాంగ్రెస్ జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు సమాయత్తం అవుతోందని తెలుస్తోంది.

- మహా వరంగల్ బ్యూరో

### పోటీకి వామపక్షాలు కూడా సై

చాప కింద నీరులా వామపక్ష పార్టీలు కూడా జరిగిన ఎన్నికల్లో కొన్ని స్థానాలను గెలుచుకోవడం విశేషం. ఇటీవల జరిగిన పంచాయతీ మున్సిపాలిటీ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో గ్రామపంచాయతీల పై ఫోకస్ చేయడంలో వామపక్షాలు విఫలమయ్యాయి. బలం ఉన్న చోటనే పోటీ చేయాలని నిర్ణయించుకున్నప్పటికీ పూర్తి స్థాయిలో పోటీ చేయలేక పోయారు. మున్సిపల్ ఎన్నికల్లో కొన్ని చోట్ల కాంగ్రెస్తో, మరికొన్ని చోట్ల బిఆర్ఎస్ తో కలిసి పోటీచేయాలని నిర్ణయించుకున్నాయి.



# రైతులకు సాగునీటిని అందించడమే లక్ష్యం

## చెక్ డ్యామ్ పనులను పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**మహా వరంగల్ బ్యూరో:** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఆకేరు వాగుపై రూ. 65 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణ పనులను వర్ధన్నపేట ఎమ్మెల్యే ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వర్ధన్నపేట పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో భూగర్భ జలమట్టాలను పెంచడం, రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఆకేరు వాగుపై నిర్మిస్తున్న ఈ చెక్ డ్యామ్ వల్ల వందలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు, వేసవికాలంలో పశువులకు తాగునీటి కొరత తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో ఆకేరు వాగు అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించిన ఆయన, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాగు పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే రూ. 65 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, నియోజకవర్గంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నీటిపారుదల శాఖ అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








# నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలి

## డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్



**మహా వరంగల్ బ్యూరో:** ఈనెల 25 వ తేదీ నుండి నిర్వహించబోయే ఇంటర్ వార్షిక పరీక్షలను పరీక్షా నిర్వాహకులు బోర్డు నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఆదేశించారు. శుక్రవారం హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఛీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, అదనపు ఛీఫ్ సూపరింటెండెంట్లకు ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి త్వరలో నిర్వహించబోయే థియరీ పరీక్షల వివరాలు తెలియజేసారు. ఇంటర్ బోర్డు ఆదేశాల 26 థియరీ పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడుతాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సం. జనరల్ 5210, ఒకేషనల్ 793 మొత్తం 6003 విద్యార్థులు, ద్వితీయ సం. జనరల్ 5356, ఒకేషనల్ 807 మంది మొత్తం 6163 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా పరీక్షల కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్, 26 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 26 మంది డిపార్ట్ మెంటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. 26 పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది బందోబస్తుకు సైతం ఏర్పాట్లు చేయనైనది. వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతుల తో పాటు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు, ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాల స్టోరేజ్, కార్యాలయ విధులు తదితర అంశాలపై పూర్తి వివరాలు తెలియజేసారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థుల మానసిక సమస్యల పరిష్కారం కొరకు 14416 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

# ఇన్‌స్పెక్టర్ ఎంఏ షుకూర్ జట్టుకు మరో కాంస్య పతకం

**మహా వరంగల్ బ్యూరో:** నాల్గవ తెలంగాణ స్టేట్ మీట్ క్రీడల్లో భాగంగా ఫుట్ బాల్ పోటీల్లో వరంగల్ ఇంతజార్గంజ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎంఏ షుకూర్ నేతృత్వంలో జట్టు మరో కాంస్య పతకం సాధించింది. శుక్రవారం సైదరాబాద్ లో నిర్వహించిన నాల్గవ తెలంగాణ స్టేట్ మీట్‌లో హాకీ క్రీడలో పాల్గొన్న వరంగల్ కమిషనరేట్ పోలీస్ జట్టు విశిష్ట ప్రదర్శన కనబరిచి రెండవ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా ఇంతజార్గంజ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎంఏ షుకూర్ నేతృత్వంలో జట్టు క్రీడా స్ఫూర్తిని కలిగి సమన్వయంతో ఆడుతూ కాంస్య పతకం సాధించడం జరిగింది. ఈ పోటీలలో మొదటి స్థానం (స్వర్ణ పతకం) హైదరాబాద్ జట్టు, ద్వితీయ స్థానం మల్కాజ్గిరి (రజత పథకం) పొందగా వరంగల్ పోలీసులు మూడవ స్థానం కైవసం చేసుకుంది. ఈ విజయం వరంగల్ కమిషనరేట్ పోలీసుల క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, జట్టు భావాన్ని ప్రతిబింబిస్తుంది.



మహా పత్రిక
ANN తెలుగు




## బ్యాడ్మింటన్‌లో వరంగల్ ఏసీపీలకు స్వర్ణం

**మహా వరంగల్ బ్యూరో:** సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా జరుగుతున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధికారులు సత్తా చాటుతున్నారు. 55 ఏళ్ల గెజిటెడ్ అధికారుల బ్యాడ్మింటన్ విభాగంలో వరంగల్ కమిషనరేట్‌కు చెందిన ఏసీపీలు జితేందర్ రెడ్డి, మధుసూదన్ జత కట్టారు వారి జోడీ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. కోర్టులో పదునైన ఆటతీరుతో ప్రత్యర్థులను చిత్తు చేసి ప్రథమ స్థానంలో నిలిచారు.

# తప్పిన పెను అగ్ని ప్రమాదం

### సకాలంలో మంటలు ఆర్పిన పోలీస్ ఫైర్ సిబ్బంది



**హన్మకొండ మహా:** మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న దుర్గాబాయి దేశముఖ్ మహిళా ప్రాంగాణం నందు చెట్లు అంటుకొని అగ్ని ప్రమాదం సంభవించిందని సమాచారం రాగా వెంటనే స్పందించిన మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ అతని సిబ్బందితో కలిసి వెళ్లి చిన్న చిన్న కొమ్మలతో మంటలు ఆర్పుటకు ప్రయత్నించినా ఎంతసేపటికి మంటలు తగ్గక ఇంకా చెలరేగడంతో వెంటనే ఈ విషయాన్ని ఫైర్ స్టేషన్ హన్మకొండ వారికి సమాచారం ఇవ్వడం తో వారు సకాలంలో ఘటన స్థలానికి చేరుకుని ఫైర్ టెండర్ ఉపయోగించి మంటలు ఆర్పడంతో నేను ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో మహిళా ప్రాంగాణం నందు సుమారు 100 మంది నర్సు ట్రైనింగ్ అమ్మాయిలు ఉన్నారని ముఖ్యంగా మహిళా ప్రాంగాణం వెనకాల టీజీఎస్డబ్ల్యూఆర్ జె సి మడికొండ గర్ల్స్ కాలేజీ ఉందని ఏదైనా అనుకోని పరిస్థితుల్లో ప్రమాదం జరిగితే చాలా ఇబ్బంది అయ్యేదని సమయానికి పోలీస్ వారు స్పందించి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరుగకుండా కాపాడరని ఇందుకు ఇన్స్పెక్టర్ పి కిషన్ తో పాటు పోలీస్ ఫైర్ సిబ్బందికి స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

# జేఎన్ఎస్ గ్రౌండ్‌లో చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడోత్సవం

### ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని, వరంగల్ ఎంపీ



**హన్మకొండ మహా:** రూరల్ టు గ్లోబల్ క్రాఫ్టింగ్ ఛాంపియన్స్ నినాదంతో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్, 2025 (ఎడిషన్--2) క్రీడోత్సవాన్ని హనుమకొండ నగరంలోని జేఎన్ ఎస్ గ్రౌండ్ లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య , హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని పేర్కొంటూ, గ్రామీణ ప్రాంతాల నుంచి మరిన్ని ప్రతిభావంతులు రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకు రావాలని ఆకాంక్షించారు. యువత క్రీడల్లో రాణిం చేందుకు ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. క్రీడలను కెరీర్‌గా ఎంచుకునే వారికి ఈ వేదిక దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి అశోక్,ఏసీపీ నర్సింగరావు, సారంగపాణి,ప్రభాకర్ రెడ్డి, క్రీడాకారులు, కోచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# పరిషత్ ఎన్నికలకు పార్టీల కసరత్తు

- పరిషత్ పై కాంగ్రెస్ పార్టీ ముందస్తు వ్యూహరచన
- ఇన్చార్జి మంత్రులకు, స్థానిక ఎమ్మెల్యేలకు తప్పని తిప్పలు
- తగ్గేదేలే అంటున్న గులాబీ పార్టీ
- పరిషత్ ఎన్నికలకు వార్షిక పరీక్షల ఫీవర్




**మహా వరంగల్ బ్యూరో:** ఇటీవల జరిగిన పంచాయతీ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుంది. అదేవిధంగా బిఆర్ఎస్ జరిగిన ఎన్నికల్లో తగ్గేదేలే అన్నట్టుగా కాంగ్రెస్కు గట్టి పోటీనే ఇచ్చి రెండవ స్థానంలో నిలిచింది. బిజెపి కూడా జరిగిన ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు పార్టీలకు దీటుగా అభ్యర్థులను నిలబెట్టి గట్టి పోటీ ఇచ్చినప్పటికీ మూడో స్థానానికి పరిమితమైందనే చెప్పుకోవచ్చు. ఇక ఇదే ఊపులో కాంగ్రెస్ జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు సమాయత్తం అవుతోందని తెలుస్తోంది.

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు పార్టీలు కసరత్తు చేస్తున్నాయి..

వరంగల్ రాజకీయ పార్టీలన్ని పరిషత్ ఎన్నికల పై దృష్టి సారిస్తున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిశాయి. తాజాగా మున్సిపల్ ఎన్నికలు కూడా ముగిశాయి. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. బిఆర్ఎస్ పార్టీ కూడా గ్రామపంచాయతీ ఎన్నికల్లో మెరుగైన స్థానాలను కైవసం చేసుకున్నది. మున్సిపల్ ఎన్నికల్లో కూడా వార్డు కౌన్సిలర్లు గెలిపించుకున్నప్పటికీ.. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లను గెలిపించుకోవడంలో సఫలీకృతం కాలేదు. పరిషత్ ఎన్నికలపై దృష్టిసారించాలని గట్టీ పట్టుదలతో బారాస నాయకత్వం వ్యూహరచన చేస్తోంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని ఆరు జిల్లాల అధ్యక్షులు, ఆయా జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, ఇన్చార్జి మంత్రుల తో పాటు ఎమ్మెల్యేలు పరిషత్ ఎన్నికలకు సన్నద్ధం చేస్తున్నారు. అనూహ్యంగా మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్స్వీప్ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12 మున్సిపాలిటీలు ఉండగా, 12 కు 12 మున్సిపాలిటీలను కాంగ్రెస్ దక్కించుకున్నది. అనుకున్న విధంగానే మున్సిపాలిటీల పై మూడు రంగుల జెండాలను ఎగురవేశారు. అదే తరహాలోనే మండల పరిషత్ దక్కించుకొని జెడ్పీలపైన కూడా మూడు రంగుల జెండాలను ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఇప్పటినుంచే వ్యూహరచన చేస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఆరు జెడ్పీలు ఉన్నాయి. ఆరుకు ఆరింటిని కూడా దక్కించుకోవాలని కాంగ్రెస్ నాయకత్వం సన్నహాలు చేస్తున్నారు. అలాగే 75 మండల పరిషత్లను కూడా దక్కించుకోవాలని పట్టుదలతో కాంగ్రెస్ నాయకత్వం ఉన్నది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే పరిషత్ ఎన్నికల్లో కూడా పునరావృతమవుతాయనే ధీమాలో కాంగ్రెస్ నాయకత్వం ఉన్నది.

## పరిషత్ ఎన్నికలకు గులాబీ పార్టీ వ్యూహం

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అనూహ్యంగా బిఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలను దక్కించుకుంది. అదే ఊపుతో మున్సిపల్ ఎన్నికల్లో కూడా సత్తా చాటింది. 12 మున్సిపాలిటీలకు గాను 5 మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక కౌన్సిలర్ల స్థానాలను గెలిచింది. కాగా స్వతంత్ర అభ్యర్థులతో మెజార్టీ మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ వ్యూహాలను అంచనావేయడంలో బిఆర్ఎస్ నాయకత్వం ఘోరంగా విఫలమైందని చెప్పుకోవచ్చు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగినట్టుగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అధికార యంత్రాంగం ముఖ్యంగా పోలీసులు కాంగ్రెస్ కు సహకరించడంలో బిఆర్ ఎస్ కు నష్టం జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. పరిషత్ ఎన్నికల్లో మున్సిపల్ ఫలితాలు రెట్టింపు కాకుండా ముందస్తుగానే సమగ్రమైన కార్యాచరణ రూపొందించి క్షేత్రస్థాయిలో అమలుచేయాలని గులాబీ నాయకత్వం ముందుకు పోతోందని తెలుస్తోంది.

## పరిషత్లోనూ సత్తా చాటుతాం

పరిషత్ ఎన్నికల్లోను తమ సత్తా చాటాలని కమలం పార్టీ గతంలో ఎన్నడులేని విధంగా ఫోకస్ పెట్టింది. ఇటీవల జరిగిన పంచాయతీ మున్సిపాలిటీ ఎన్నికల్లో కమల నాయకత్వం ఓటు బ్యాంకును పెంచుకోగలిగింది. ముఖ్యంగా కేంద్రంలోని నరేంద్రమోడీ నాయకత్వంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. దాని ఫలితంగానే గ్రామపంచాయతీలో మెరుగైన ఫలితాలను సాధించుకున్నారు. తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కొంత ప్రభావం చూసినప్పటికీ.. ఆశించిన స్థాయిలో ఫలితాలను రాబట్టుకోలేక మూడో స్థానంలో నిలిచి పోయింది. అయితే పరిషత్ ఎన్నికల్లో కూడా అన్ని స్థానాలల్లో పోటీచేయాలని కమలం పార్టీ భావిస్తోంది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను బేరీజు వేసుకుంటూ పరిషత్ ఎన్నికల్లో ఎలా వెళ్లాలనే వ్యూహాలను రచిస్తోంది. గ్రామపంచాయతీ, మున్సిపాలిటికన్న పరిషత్ ఎన్నికల్లో ఓటు బ్యాంకును పెంచుకోవడంతో పాటు మండలపరిషత్ల పై కాషాయ జెండా ఎగురవేయాలని పట్టుదలతో కమలనాయకత్వం ముందుకెళ్తున్నది.

## పోటీకి వామపక్షాలు కూడా "సై"

చాప కింద నీరులా వామపక్ష పార్టీలు కూడా జరిగిన ఎన్నికల్లో కొన్ని స్థానాలను గెలుచుకోవడం విశేషం.ఇటీవల జరిగిన పంచాయతీ మున్సిపాలిటీ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో గ్రామపంచాయతీల పై ఫోకస్ చేయడంలో వామపక్షాలు విఫలమయ్యాయి. బలం ఉన్న చోటనే పోటీచేయాలని నిర్ణయించుకున్నప్పటికీ పూర్తి స్థాయిలో పోటీచేయలేకపోయారు. మున్సిపల్ ఎన్నికల్లో కొన్ని చోట్ల కాంగ్రెస్తో, మరికొన్ని చోట్ల బిఆర్ఎస్ తో కలిసి పోటీచేయాలని నిర్ణయించుకున్నాయి. మానుకోటలాంటి మున్సిపాలిటీలో సీపీఐ మూడు స్థానాలను, సీపీఎం మూడు స్థానాలను గెలుచుకున్నాయి. మరికొన్ని మున్సిపాలిటిల్లో కూడా ఒకటి చొప్పున వార్డు సభ్యులను గెలిపించుకున్నారు. అయితే పట్టణ ప్రాంతాలకన్నా గ్రామీణ ప్రాంతాలల్లో కొంతబలమైన నాయకత్వం ఉండటం, క్యాడర్ కూడా ఉండటంతో పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పొత్తుపెట్టుకొని పోటీచేయాలని భావిస్తున్నారు. మొత్తంగా అన్ని రాజకీయ పార్టీలు పరిషత్ ఎన్నికల సమరానికి సై అంటున్నాయి.

## పరిషత్ ఎన్నికలకు వార్షిక పరీక్షలు అడ్డంకి

ఈనెల చివరిలో ఇంటర్ పరీక్షలు, అలాగే మార్చి నెలలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. వార్షిక పరీక్షలు ప్రారంభంకావడంతో ఎన్నికలకు అవరోధంగా మారవచ్చని, అటు ఎన్నికల సంఘం, ఇటు ప్రభుత్వం కూడా భావిస్తోంది. ఒకవేళ ఎన్నికలు నిర్వహించడం చూస్తే ఈ వారం, పదిరోజుల్లోనే నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించుకోవాలి. లేనిపక్షంలో ఏప్రిల్ చివరి వారంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి. కాగా మే నెలలో అయితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం వేడి వేడిగా పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాము. ఆ వేడి తగ్గక ముందే పరిషత్ ఎన్నికలు కూడా నిర్వహించాలనే అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఎన్నికల సంఘం ముందస్తుగా ఎన్నికలకు సమాయత్తమవుతుందా.. లేదా.. స్కూల్స్, ఇంటర్ పిల్లల పరీక్షలు అయిపోయాక నిర్వహించాలనే చర్చ జోరుగా సాగుతోంది. పరీక్షల సమయంలో పార్టీల ప్రచారంతో విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతాయని విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు. పరీక్షల అనంతరం ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు తల్లితండ్రుల నుంచి వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.!

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..

## రా చౌరస్తాలో కూర్చుందాం.. మాజీ ఎమ్మెల్యే పై మండిపడ్డ ఎమ్మెల్యే నాయిని

- వయసు పెరుగుతున్న మనసులో కక్ష్య తత్వం పోలేదన్న నాయిని
- వాడ వాడకు ఎమ్మెల్యే నాయిని కార్యక్రమం
- కాంగ్రెస్ రెండేళ్ల అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్తాం
- సమస్యలను చూసి భయపడే ప్రసక్తే లేదు
- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం
- మేయర్,అన్ని శాఖల అధికారుల తో కలిసి డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే నాయిని



**హన్మకొండ మహా:** ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 26 డివిజన్ లలో డివిజన్ పర్యటనకు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మొదటగా 4 వ డివిజన్ లో రెండేళ్ల ప్రగతి పై మన వాడకు మన నాయిని కార్యక్రమం నిర్వహించారు. బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్ని శాఖల అధికారుల తో కలిసి నేరుగా 4 వ డివిజన్ పెద్దమ్మగడ్డ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దత్తక్షేత్రం ఆలయ అభివృద్ధి నిర్మాణం కోసం రూ 1 కోటితో శంకుస్థాపన చేశారు. తదనంతరం పెద్దమ్మగడ్డ ప్రధాన కెనాల్ వెంట ఉన్న రోడ్డు, బొల్లం టవర్స్, అక్షర కాలనీ,యాదవ నగర్ కాలనీలలో పర్యటించారు. అంతర్గత రోడ్లు, స్వచ్ఛత, పరిశుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. చాలా కాలనీలలో మెరుగైన అభివృద్ధి కార్యక్రమాలు చేయటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,ఎమ్మెల్యే కు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ..డివిజన్ ల వారీగా సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని గతంలో ఎన్నికల్లో పాదయాత్రగా నా సృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించి ముందుకు వస్తున్నామని ఇందుకోసం అన్ని శాఖల అధికారులతో కలిసి నేరుగా ప్రజలవద్దకే వెళ్తున్నామని చెప్పారు. గడిచిన రెండేళ్లలో జరిగిన అభివృద్ధికి ప్రజలే సాక్ష్యంగా నిలుస్తున్నారని రెండేళ్లలో ఇంత చేసిన మేము రానున్న రోజుల్లో ఇంక ఎంతో అభివృద్ధి చేయగలమని ప్రజలకు అభివృద్ధి పట్ల సానుకూల స్పందన, ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై పెరుగుతున్న ఆదరణకు కొందరు నాయకులు ఓర్వలేక పోతున్నారని కులాలు, మతాల పేరు



పెట్టుకుని రాజకీయం మానుకోవాలని బిఆర్ ఎస్, ఇతర పార్టీ నేతలకు సూటిగా తెలియజేశారు. భద్రకాళి ఆలయ గుడిసె వాసులకు మొసలి కన్నీరు కార్చుతూ తప్పుదోవ పట్టిస్తున్నారని గతంలో ఎమ్మెల్యే గా ఉన్న వినయ్ భాస్కర్ ఆనాడు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన గుడిసెలు తొలగించాలని తీర్మానం చేసిన విషయం అప్పుడే మర్చిపోయారా అని అన్నారు. ఇప్పుడు ఆలయం అభివృద్ధి జరుగుతుంటే తనకు చెడ్డపేరు వస్తుందని గుడిసేవాసులను పక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు. గతంలో రాజీవ్ గాంధీ హన్మంత్, సిక్తా పట్నాయక్ కలెక్టర్లుగా ఉన్న సమయంలోనే నువ్వు తీర్మానం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నా దగ్గర అన్ని ఆధారాలు కూడా ఉన్నాయని దళితులను నేనేదో మోసం చేసినట్టు మొసలి కన్నీరు కార్చుతున్నారని పేర్కొన్నారు. మీ హయాంలో అన్ని ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఇప్పుడు కోర్టుకు వెళ్లి స్టే లు తెచ్చుకుంటున్నారని అందరికీ తెలిసిందే అని అన్నారు. ముఖ్యంగా భద్రఖాళీ ఆలయ ఆవరణలో ఉన్న గుడిసె వాసులకు ఎటువంటి అన్యాయం చేయాలనే ఉద్దేశం నాకు లేదని స్పష్టం చేశారు. పెట్టుబడి దారుల మెప్పు కోసం మాజీ ఎమ్మెల్యే ప్రజల్ని ఉసి గొలిపే ప్రయత్నం చేస్తున్నారని ఎన్నికల సమీపిస్తున్న వేళ తన ఉనికిని కాపాడుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే వరకు బుద్ధి వచ్చేలా లేదని వయసు పెరుగుతున్న మనసులో కక్ష్య తత్వం పోలేదని ఘాటుగా విమర్శించారు.ప్రజలకు సూటిగా ఒక్కటే చెప్తున్న అభివృద్ధి జరిగింది వాస్తవం కదా నేను రెండేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తెచ్చిన నిధులు, అభివృద్ధి నువ్వు 10 ఏళ్లలో చేసిన అభివృద్ధికి చర్చకు సిద్ధమా.. రా .. చౌరస్తాలో కూర్చుందాం అని సవాల్ విసిరారు. అభివృద్ధి చేసేది ఎవరో- అభివృద్ధి నిరోధకులు ఎవరి ప్రజలు గమనిస్తున్నారని ఎంతో వెనుకబడిన నియోజవర్గాన్ని అన్నిరంగాల్లో ఎటువంటి కబ్జాలు,అల్లర్లు లేకుండా అభివృద్ధి చేస్తుంటే అభినందించాల్సిన బాధ్యత మరిచిపోయి తమ స్వలాభ రాజకీయాల కోసం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని బిఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పై ధ్వజమెత్తారు. మీరు ఇప్పటికైనా పద్దతి మార్చుకుని అభివృద్ధి ప్రజా సమస్యల పై మాకు సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. రానున్న మూడేళ్ళలో పశ్చిమ నియోజవర్గానికి అభివృద్ధిలో ముందుకు ఉంచకపోతే ఓటు కూడా అడగనని తేల్చి చెప్పారు. పర్యటన అనంతరం యాదవనగర్ కమ్యూనిటీ హాల్లో బ్లాక్ అధ్యక్షులు హనుమకొండ అంబేద్కర్ రాజు ఆధ్వర్యంలో 4 వ డివిజన్ కి సంబంధించిన బూత్ కమిటీ సభ్యులు, ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే గా గెలిచిన అంటే కీలక భూమిక బూత్ స్థాయి నాయకులే ప్రత్యేకం అని వెల్లడించారు. బూత్ స్థాయి నుంచి నియోజవర్గ స్థాయి వరకు అందరి సమన్వయం అవసరమని చెప్పారు. ఈ బూత్ లో ఏ సమస్యలు ఉన్నాయో నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అర్హత కాలిన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు.









# వైభవంగా గణపతి సచ్చిదానంద సభ మండపం శంకుస్థాపన

## పాల్గొన్న మేయర్, ఎమ్మెల్యే, కుడా చైర్మన్

**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ నగరం ములుగు రోడ్డు లోని శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రంలో అవధూత దత్త పీఠం నుండి విచ్చేసిన బ్రహ్మశ్రీ కళ్యాణ్ శర్మ పర్యవేక్షణలో శ్రీ హనుమత్ హోమం, శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామి వారి కళాపకర్షణ స్వామి వారిని వేరేచోట ప్రతిష్ట తాత్కాలిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి మన ఆశ్రమానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదం, అల్పాహారం వితరణ జరిగింది. శుక్రవారం హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ నగర ప్రముఖులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని శ్రీ గణపతి సచ్చిదానంద సభ మండపం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న ఆశ్రమం ట్రస్ట్ సభ్యులు, దత్త భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ వరద దత్త క్షేత్రంలో శ్రీ గణపతి సచ్చిదానంద సభ మండపం పనులు ప్రారంభం అయినసందర్భంగా కార్యక్రమాలను జయప్రదం చేసిన వారందరికీ వై వి వామన్ రావు, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ దత్త జ్ఞాన బోధ సభ వరంగల్ ట్రస్ట్ ధన్యవాదాలు తెలిపారు.



# జెడ్పిహెచ్ఎస్ పాఠశాల సందర్శన

- విద్యార్థులకు ఉత్తమ విద్యా ను అందించాలి
- ఒక విద్యార్థి ఒక మొక్క కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలి
- లోపాలను సరి చేసి వారంలోపు నివేదికను పంపండి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం దుగ్గొండి లోని పీఎం శ్రీ జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలను సందర్శించి, పీఎంశ్రీ పథకం కింద మంజూరైన నిధుల వినియోగం, మౌలిక సదుపాయాల అభివృద్ధి విద్యా వాతావరణాన్ని సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా తరగతి గదులు, నూతన వంటశాల, భోజనశాల, సైన్స్ ల్యాబ్, ఏటీఎల్ ల్యాబ్, గ్రంథాలయం, బాలురు బాలికల మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు పాఠశాల ప్రాంగణంలోని పచ్చదనాన్ని స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పీఎంశ్రీ పథకం లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించాలన్నారు.

నూతనంగా నిర్మించిన వంటశాలను పూర్తిగా శుభ్రపరిచి తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని, ప్రస్తుత వంటశాల ప్రదేశాన్ని ఖాళీ చేసి శుభ్రపరచి అంగన్వాడీ కేంద్రానికి అప్పగించాలని ఆదేశించారు. వంటశాల సమీపంలోని డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. నూతన భోజనశాలను పరిశుభ్రంగా నిర్వహిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. బాలికల మరుగుదొడ్ల కు సౌకర్యవంతమైన మార్గం నిర్మించాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత తాగునీటి సదుపాయాల నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. సైన్స్ ల్యాబ్ కు ర్యాంప్ నిర్మించి దివ్యాంగ విద్యార్థులకు సౌలభ్యం కల్పించాలని, అన్ని కిటికీలకు మెష్ అమర్చాలని సూచించారు. గ్రంథాలయంలో పుస్తకాలను క్రమబద్ధంగా అమర్చి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలన్నారు. సైన్స్ ల్యాబ్ ఏటీఎల్ ల్యాబ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. క్రీడా సామగ్రిని సక్రమంగా ప్రదర్శించి విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలని, పాఠశాల ప్రాంగణంలోని చెట్లకు పేర్లు పెట్టి క్యూ ఆర్ కోడ్లతో లేబుల్ చేయాలని, ఒక విద్యార్థి ఒక మొక్క కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. సందర్శనలో గుర్తించిన లోపాలను ఒక వారం లోపు సరిచేసి, ఫోటోలతో కూడిన అనుసరణ నివేదికను సమర్పించాలని ప్రధానోపాధ్యాయునికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత మరియు నాణ్యమైన విద్యను మరింత బలోపేతం చేయడం ద్వారా పీఎంశ్రీ పథకం లక్ష్యాలను సాధించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, ప్రధానోపాధ్యులు సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సంత్ సేవలాల్ బోధనలు నేటి తరానికి ఆదర్శప్రాయం

## ఎమ్మెల్యే దొంతి, వరంగల్ జిల్లా కలెక్టర్.. ఘనంగా సంత్ సేవలాల్ జయంతి ఉత్సవాలు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవరంలో సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచి సమాజంలో ఐక్యత, నీతి, సేవా భావాలను పెంపొందించిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన బోధనలు నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సేవలాల్ మహారాజ్ చూపిన మార్గంలో సమాజ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా వినియోగించుకొని బంజారా సమాజం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి , స్థానిక ప్రజాప్రతినిధులు, బంజారా సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సేవలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.






# భౌతిక దాడులకు పాల్పడితే చర్యలు

## మట్టెవాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు

**మహా వరంగల్ బ్యూరో:** మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది పై మద్యం మత్తులో బహిరంగంగా గొడవ చేస్తూ, విధుల్లో ఉన్న పోలీస్ అధికారులను దూషించి, వారి పై భౌతిక దాడికి పాల్పడిన వ్యక్తి పై మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేశారు.

### సంఘటన వివరాలు

తేదీ 19, 2026 రాత్రి సుమారు 11:40 గంటల సమయంలో, వరంగల్ సెంట్రల్ జైలు వార్డర్ గా పనిచేస్తున్న గోనె సతీష్ (39), సెంట్రల్ జైలు పెట్రోల్ పంప్ వద్ద మహేష్ బాలరాజు అనే వ్యక్తి ఒక ఆటో డ్రైవర్‌తో గొడవ పడటం గమనించారు. ఆ గొడవను ఆపడానికి పోలీస్ విధుల్లో ఉన్న సతీష్ ప్రయత్నించగా, నిందితుడు బాలరాజు అతని పై తిరగబడ్డాడు.సతీష్ యూనిఫాం లో ఉన్నప్పటికీ, నిందితుడు అత్యంత అసభ్య పదజాలంతో దూషిస్తూ, అతని యూనిఫాం కాలర్ పట్టుకుని ఐడెంటిటీ కార్డును చింపివేసి భౌతిక దాడికి పాల్పడ్డాడు. సతీష్ ఈ ఘటనను తన మొబైల్ ఫోన్‌లో వీడియో తీస్తుండగా, నిందితుడు మరింత రెచ్చిపోయి బెదిరింపులకు దిగాడు.

### అరెస్ట్ తదుపరి చర్యలు..

బాధితుడు వెంటనే డైల్ 100 కు సమాచారం అందించగా, మట్టెవాడ పి ఎస్ నుండి బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ బి. వినయ్ (పీసి 3242) పెట్రో కార్ కానిస్టేబుల్ ఎన్. చందు (పీసి 3008) రాత్రి 11:55 గంటలకు ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడు వారితో కూడా దురుసుగా ప్రవర్తించి, కానిస్టేబుల్ వినయ్ ఛాతీ పై పిడికిలితో కొట్టి, అతని చేతి పై కొరికి గాయపరిచాడు. అనంతరం ఎస్.ఐ శివకృష్ణ అక్కడికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. బ్రీత్ అనలైజర్ పరీక్ష ( బిఆర్సీ157) నిర్వహించగా, నిందితుడు విపరీతంగా మద్యం సేవించి ఉన్నట్లు (546 ఎంజీ /100ఎంఎల్) నిర్ధారణ అయ్యింది.

### నిందితుడి పై చట్టపరమైన చర్యలు

బాధితుడి ఫిర్యాదు మేరకు మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్ కింద ఈ క్రింది సెక్షన్ల ప్రకారం క్రైమ్ నంబర్ 70/2026 సెక్షన్ 132 ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించడం తో పాటు దాడి చేయడం ద్వారా సెక్షన్ 296(బి): బహిరంగ ప్రదేశంలో అసభ్యంగా ప్రవర్తించడం దూషించడంతో సెక్షన్ 115(2) ఉద్దేశపూర్వకంగా గాయపరచడం కింద కేసు నమోదైందని ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆధారాలను పోలీసులు సేకరించారు. నిందితుడు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్నాడు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం ముఖ్యంగా విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల పై దాడులు చేసినా లేదా ఆటంకం కలిగించినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మట్టెవాడ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎన్ కరుణాకర్ రావు వరంగల్ పోలీసులు హెచ్చరించారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్టీయూటీఎస్ పోరాటం

## ఎస్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గన్నోజు ప్రసాద్, కొరవి సుధాకరాచారి

**తొర్రూర్ మహా:** టీచర్ల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ టీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గన్నోజు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొరవి సుధాకరాచారిలు తెలిపారు. శుక్రవారం తొర్రూరు హైస్కూల్ లో ఎస్టీయూ టీఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశంలో వెంటనే ఉద్యోగులకు మెరుగైన పిఆర్సిని అమలు చేయాలని కోరారు. పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బకాయిలను చెల్లించాలని, ఉద్యోగులకు లబ్ధి చేకూరేలా ఈహెచ్ఎస్ ను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు.కేజీబీవీ, ఎస్ఎస్ఏ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేయాలని, మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. 2020 పిఆర్సి లో ఉపాధ్యాయులకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను వెంటనే చెల్లించాలన్నారు.





సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు ఎస్టియు పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాములు, చంద్రప్రకాష్,గుంటుక శ్రీనివాస్, యాకయ్య, సిహెచ్ రమేష్, బి సంపత్ కుమార్, ఏకాంబరాచారి, సంపత్,హరికృష్ణ

# బాలానగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## అధ్యక్షులు గందె గోవిందరాజులు







**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరం బట్టల బజార్ లోని 900 ఏళ్ల చరిత్ర కలిగిన అత్యంత ప్రాచీన ప్రసిద్ధిగాంచిన శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారి ఉత్సవసేవా సమితి ఆధ్వర్యంలో తేదీ 24-02-2026 మంగళవారం నుండి 01-03-2026 ఆదివారం వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు మన సేవా సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు గందె గోవింద రాజులు, కమిటీ మెంబర్ గందె నవీన్ కుమార్ ఆలయ మందిరంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆలయ విశిష్టతను బ్రహ్మోత్సవాల పూజా కార్యక్రమాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి వివరాలను వెల్లడించారు. అనంతరం సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతిరోజు నిర్వహించే స్వామివారి కార్యక్రమాలకు సభ్యులందరూ సకుటుంబంగా సమేతంగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలను స్వీకరించగలరని అధ్యక్షులు కోరారు. ముఖ్యంగా ఈ సందర్భంగా పూజా కార్యక్రమల వివరాలను వెల్లడిస్తూ ప్రతి రోజు ఉదయం, సాయంత్రం జరుగు స్వామి వారి మూల మంత్ర హవనం లో సంకల్పం చేయించు కోగలరని ఈ సంకల్పం హవనం వల్ల ఆర్థిక ఇబ్బందులు, శారీరక, మానసిక సమస్యలు దూరం అవుతాయని నమ్మిక. అందుచేత సభ్యులు తప్పక సంకల్పం చేయించుకో గలరని 25-02-2026 బుధవారం సాయంత్రం శేష వాహన సేవలో మేల్కోట పీఠ శ్రీ శ్రీ శ్రీ శఠకోపముని రామానుజ జీయర్ స్వామి విచ్చేసి మంగళాశాసనాలు అనుగ్రహిస్తారని 26-02-2026 గురువారం శ్రీ సుదర్శన నారసింహ హోమం (ఇష్టి) లో భాగంగా దివి 27-02-2026 శుక్రవారం నిర్వహించే స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం,శ్రీనివాస కళ్యాణం తో పాటు తేదీ 28-02-2026 శనివారం జరుగుతుందని అలాగే శ్రీ మహాలక్ష్మీ హోమం, అమ్మవారి కి సారె రథోత్సవం తో పాటు తేదీ 1-03-2026 ఆదివారం ఉదయం చక్రస్నానం, మహా పూర్ణాహుతి అనంతరం సాయంత్రం స్వామి వారికి విశేషంగా జరిగే పుష్పయాగంలో భక్తులందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని శ్రీవారి ఉత్సవ సేవా సమితి అధ్యక్షులు గందె గోవింద రాజులు, గుముడవెల్లి సత్యనారాయణ రావు కార్యదర్శి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ అనువంశిక ధర్మకర్త ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రీనివాసచార్యులు, ఈవో రత్నాకర్ రెడ్డి తో పాటు ఆలయ అర్చకులు శ్రీధర్, సమితి సభ్యులు పాల్గొన్నారు.

# భూసేకరణ పెండింగ్ చెల్లింపులపై సమీక్ష

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి,వైస్ ఛైర్పర్సన్ చాహత్ బాజ్ పాయి, లతో కలసి జిల్లాలో పలు అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్డు సంబంధించిన భూసేకరణ పెండింగ్ చెల్లింపుల పై సమీక్షించి, సంబంధిత శాఖలు వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలన్నారు. రోడ్డు పనుల విషయంలో ఫేజ్--1లో పూర్తైన పనుల పురోగతిని పరిశీలించి, ఫేజ్--2లో రోడ్ల నిర్మాణానికి భూసేకరణకు త్వరితగతిన చర్యలు



తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ ఆర్డీవో సుమ అజిత్ రెడ్డి, కుడా సిపిఓ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.